# 22

# నో సర్‌ప్రైజ్!

## (6:1-8)

అది నీ జన్మదినం, ఎవరికీ జ్ఞాపకం లేదని నీవు అనుకొంటున్నావు. నీవు ద్వారం దగ్గరకు వచ్చావు, "సర్‌ప్రైజ్!" అని ఎవరో ఒకరు పెద్దగా అరిచారు. వెంటనే, వారి ముఖముల మీద చిరునగవుతో నీ స్నేహితులు నీ చుట్టు మూగారు. అనేకులకు అది మనోహరమైన సర్‌ప్రైజ్.[1]

కొన్ని ఎదురు చూడబడిన సంభవాలలో వింత ఏమీ ఉండదు. నీవు కారు కొన్న కొద్ది వారాలలో, అది రిపేర్ అయింది. దాన్ని బాగుచేయడానికి వేల రూపాయలౌతాయని రిపేర్ చేసేవాడు అన్నాడు. తాను యిచ్చిన గ్యారంటీ చేతిలో ఉంచుకొని డీలర్ దగ్గరకు నీవు వెళ్లావు. నవ్వుతూ, డాక్యుమెంట్ చాలా అందంగా ప్రింటు చేసిన సంగతి తెలిపాడు. ఈ బండికున్న ఈ ప్రత్యేకమైన సమస్య గ్యారంటీలో చేర్చబడలేదని అతడన్నాడు. సర్‌ప్రైజ్!

నీకు ఒంటిలో బాగులేదు. అది సీరియస్ అని నీవు తలంచలేదు – నీవు తరచుగా అలసట చెందుతున్నావు. అయినా, చెక్కప్ చేయించుకోవాలని నీవు తీర్మానించుకున్నావు. పలు పరీక్షలు చేయించి, పరీక్ష చేసే గదిలోనికి తీసికొనిపోయి, ముఖం సీరియస్‌గా పెట్టి నీకు "బ్లడ్ క్యాన్సర్," అని చెప్పాడు. "మేము నీకు సహాయం చేయగలగవచ్చు, లేకపోవచ్చు." సర్‌ప్రైజ్!

ఎదురు చూచే సంభవాలు అప్పుడప్పుడు ఉత్సాహము లేనివిగా ఉండవచ్చు గాని, అనుదిన కార్యకలాపాలకు సంబంధించినంతమట్టుకు, ఏమి ఎదురు చూస్తామో వాటిని ఎరుగగోరతాము. సాధారణంగా చెప్పాలంటే, "సర్‌ప్రైజ్‌లు" ఏవీ లేకుండ ఉండాలని కోరతాం.

క్రైస్తవునికి "సర్‌ప్రైజ్" లేని జీవితం ప్రాముఖ్యమైనదని ప్రభువు తలంచుచున్నాడు, – ప్రత్యేకంగా హింసకు సంబంధించి. తన శిష్యులు ఎదుర్కొనే హింసను గూర్చి దిగ్భ్రమ కలిగించెడు నిర్దాక్షిణ్యంగా ప్రభువు పలికారు:

> సహోదరుడు సహోదరుని, తండ్రి కుమారుని, మరణమునకు అప్పగించెదరు; పిల్లలు తలిదండ్రులమీద లేచి వారిని చంపించెదరు. మీరు నా నామము నిమిత్తము అందరిచేత ద్వేషింపబడుదురు; అంతమువరకు సహించినవాడు రక్షింపబడును (మత్తయి 10:21, 22).
>
> నేను భూమిమీదికి సమాధానమును పంపవచ్చితినని తలంచకుడి; ఖడ్గమునే గాని సమాధానమును పంపుటకు నేను రాలేదు (మత్తయి 10:34).[2]

పౌలు కూడ అలాగే బోధించాడు. "అనేక శ్రమలను అనుభవించి మనము దేవుని రాజ్యములో ప్రవేశింపవలెనని" ... క్రొత్తగా క్రైస్తవులైనవారికి అతడు తెలిపాడు (అపొస్తలుల కార్యములు 14:22బి). "క్రీస్తుయేసునందు సద్భక్తితో బ్రదుక నుద్దేశించువారందరు హింసపొందుదురు" అని అతడు వ్రాశాడు (2 తిమోతి 3:12). క్రీస్తును వెంబడించేవారు అనుభవించే హింసను గూర్చి పేతురు బహుగా రాశాడు; "ప్రియులారా, మిమ్మును శోధించుటకు మీకు కలుగుచున్న అగ్నివంటి మహాశ్రమనుగూర్చి మీకేదో యొక వింత సంభవించునట్లు ఆశ్చర్యపడకుడి" (1 పేతురు 4:12).

మన గత పాఠంలో, నలుగురు రౌతులతో కీడును ముందుగా తెలిపెడు దర్శనమని నేను సూచించాను. "అగ్నివంటి మహా శ్రమలు" తమకు ముందుగానున్నట్టు మొదటి శతాబ్దపు క్రైస్తవులకు "సర్‌ప్రైజ్‌లు" ఏవీ లేవు. ప్రకటన యొక్క విషయాన్ని ప్రారంభించ డానికి యిది యొక వీలైన కారణమైయుంటుందని ముందే సూచించాను. మన జీవితాలను క్రీస్తునకు సమర్పించినప్పుడు అందులో ఏమి యిమిడియుందో మనం యింకా అర్థం చేసికోవాలి. ఆ నలుగురు రౌతులను నేటి సవాళ్లకు ప్రత్యేకమైన వర్తింపుతో, మనం కొనసాగించి చదువుదాం. (పేజీ 119 చూడు.)

## రౌతులు యింకా స్వారి చేస్తూనే ఉన్నారా?

భీతినిగొల్పెడి రౌతులు మొదటి, రెండు, మూడు శతాబ్దాలలో మాత్రమే స్వారి చేయలేదని గ్రహించు. లోకంలోనికి పాపం ప్రవేశించిన నాటనుండే వారు పరుగిడ ప్రారంభించారు (ఆదికాండం 3), వారు మానవ జాతిని యుగములలో బాధిస్తునే ఉన్నారు. ప్రకటన 6:1–8ని "చరిత్ర యొక్క కష్టపు వేదుక" అని పిలువబడింది. మొదటి నాలుగు దృశ్యములు "భయంకరమైన కథను చెప్తుతాయి. మానవ ప్రయాస యొక్క వ్యర్థతను, కలతను తెలిపే కథయది; నాగరికుల యొక్క ఔన్నత్య పతనాలను తెలిపే విరక్తుని వింతైన శబ్దం" అని జాన్ బౌమన్ అన్నాడు.[3] మనుష్యుడు మనిషికి చేసే అమానుష్యత్వానికి వచ్చే కీడుకు లేక చెడుగుకు ఆ నలుగురు రౌతులు సూచనగా ఉన్నట్టు యుగెన్ పీటర్ సన్ అన్నాడు:

> యుద్ధము సాంఘీకమైన కీడు; కరువు మానవ దేహ పరిసరానికి సంబంధించిన కీడు; వ్యాధి దేహ శాస్త్రానికి సంబంధించింది. సమాజము యొక్క మంచితనం మీద యుద్ధం దాడి చేస్తుంది; దేవుని ఔదార్యాన్ని కరువు చెరిపి దాన్ని పాడుచేస్తుంది; రోగము దేవుడనుగ్రహించిన దేహాలను పాడుచేసి నాశనం చేస్తుంది: సమాజానికి విరోధంగా పాపం చేస్తుంది, దేశానికి విరోధంగా పాపం చేస్తుంది, శరీరానికి విరోధంగా పాపం చేస్తుంది.[4]

నేనొక ప్రతిఘటనను వినగలను: "తప్పకుండ, ఆ నలుగురు రౌతులు తమ గుర్రాలను గతంలో ఎప్పుడో సాలలో కట్టివేశారు. వికాసపు యుగంలో వారు యింకను స్వారి చేయడం లేదు, కదా?" "అవును, వారింకను స్వారి చేస్తునే యున్నారు!" అని బిగ్గరగా వినిపించే జవాబుకు రుజువు ఉందని నేను తలంచుచున్నాను. మన గత పాఠంలో,

Bruce Metzger కామెంట్ గుర్తించాం: "పుస్తకాల్లో, వార్తాపత్రికల్లో, మేగజైన్ వ్యాసాల్లో, రేడియో ప్రచారంలో, ప్రకటనలోని నలుగురు రౌతులు నేటి భూమండలానికి అడ్డంగా స్వారి చేసికొంటూ పోయే దృశ్యాన్ని చూస్తున్నాం."[5] Burton Coffman దానితో ఏకీభవించాడు: "పాడుచేసే ఈ రౌతులు ఏమి చేస్తున్నారో ప్రతి ఉదయపు వార్తాపత్రిక వివరిస్తుంది, … సరిగ్గా యిప్పుడే లోకవ్యాప్తంగా."[6]

ఆ రౌతులు ఎల్లప్పుడు భూమిమీద ఉన్నారు, ఉంటారు అనేదానికి రుజువు కావాలని కోరితే, ఈ క్రింది సమాచారాన్ని ఆలోచించు:

### తెల్ల గుర్రంమీద కూర్చున్నవాడు

తమ యిష్టాన్ని యితరులపై అధికార పూర్వకంగా రుద్దే ఏ వ్యక్తినైనా, గుంపునైనా ఈ మొదటి రౌతు సూచిస్తున్నట్టు నేను చెప్పాను.[7] కయీనుతో ఆరంభమై, యితరులకు చెందింది తమకు కావాలని జనులు ఆశిస్తూ ఉన్నారు – దాన్ని పొందడానికి వారు ఎంత దూరమైనా వెళ్లతారు.[8]

> ఒక భిక్షగాడు ఒక కోటీశ్వరుని యిలా అడిగాడు,
> "నిన్ను నిజంగా సంతోషపెట్టడానికి
> యింకా ఎన్ని రూపాయలు కావాలి?"
>
> భిక్షగాని పాత్రలోనికి తన చేతులను చాచి,
> "ఇంకొకటి మాత్రమేనని"
> ఆ కోటీశ్వరుడు బదులిచ్చాడు.[9]

"లోకంలో ఉన్న భూమియంతా నాకక్కరలేదు; నా చేనితో *కలిసింది* మాత్రమే నాకు కావాలి" అని చేపట్టుకొనే ఒక భూస్వామి అన్నాడు.

తెల్లని గుర్రం మీద స్వారి చేసేవాడు ప్రతి బాంధవ్యపు స్థాయిలోను, అంటే – వ్యక్తిగతపు, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పని చేస్తాడు. "జయించుట," "ఏకాధిపత్యం," "పేరాశ" లేక "కట్టుబాటుకు లోబడని స్వార్థం" అనే ఏ పేరు నీవు దానికి పెడతావో గాని, లోకం గుండా గనులు వేయించుకొంటూ అతడు పోతాడు – దానితో వెంటనే తప్పనిసరిగా ఉంటుంది.

### ఎర్రని గుర్రంమీద కూర్చున్నవాడు

పాపరోగంతో కూడిన లోకానికి "యుద్ధాలు, యుద్ధ సమాచారాలు" ఎప్పుడు ఉంటూనే ఉంటాయి. Albert Einstein విషాదకరంగా యిలా అన్నాడు: "మిక్కిలి బలముగల రాజ్యాలు ఎంత కాలమైతే గొప్ప అధికారము గలవైయున్నాయో, అంతవరకు యుద్ధాలు తప్పవు."[10] యుద్ధాన్ని గొప్ప చేసే ప్రయత్నాలు జరిగాయి, కాని 1880లో పలికిన సైన్యాధిపతి విలియం టెకూమెష్‌షెర్మన్ యింకా నిజమన్నట్టు వినిపిస్తాయి: "యుద్ధమంటే నేను విసిగిపోయి దేహారోగ్యము చెడినవాడనై యున్నాను … ఒక్క తుపాకీ

గుండు కూడ పేల్చని, గాయపడినవారి మూల్గులు మరియు కీచుమని అరిచే కేకలు, ఎన్నడూ వారు మాత్రమే ఎక్కువ రక్తపాతానికి, ఎక్కువ పగతీర్చుకొనడానికి, ఎక్కువ వినాశనానికి కేకలు వేస్తారు."[11] షెర్మన్ ప్రతిపాదనలో ఉన్న యుద్ధాలు జరిగిన స్థలాల్లో నేను సంచరించాను. దిఙ్మండలము వరకు వ్యాపించియున్న సమాధుల దొడ్డులను నేను సందర్శించాను. మనుష్యుల జీవితాలలో, మనస్సుల్లో, శరీరాల్లో మిగిల్చిన విషాదకరమైన దృశ్యాలను చూచాను. శేషించినవారి మొద్దుబారిన దుఃఖాన్ని నేను పంచుకున్నాను. రెండవ రౌతు యింకను మన మధ్య స్వారి చేస్తూనేయున్నాడు – ఒక్క రోజైనా తన గుర్రాన్ని కట్టివేయనంటున్నాడు.

## నల్ల గుర్రంమీద కూర్చున్నవాడు

ఎన్నడో పని విరమణ చేయవలసిన రౌతు ఎవడైనా ఉంటే, అతడు నల్ల గుర్రంమీద కూర్చుండినవాడే అయ్యుండాలి: ఆర్థిక యిబ్బంది. వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతునే ఉంది; ఒకడు వెయ్యి మందికి ఆహారం అందించగలుగునట్లు పండించగలడు.[12] అయినా, ఈ రాత్రికి ప్రపంచ జనాభాలో 70 శాతం ఆకలితో పడకకు వెళ్లతారు. నేను కళ్లు మూసికొన్నప్పుడు, వారి ఆకలి మంటలను చల్లార్చుకొనడానికి ఏమీ లేని స్త్రీ పురుషులు చెత్త కుండీల వద్ద కూర్చుండి కొద్దిపాటి రొట్టె ముక్కలకొరకు గెలుకుతూ ఉంటారు లేక పులి యిస్తళ్లవద్ద మిగిలిన దాన్ని పోగేసికొన్న – లేక ఉబ్బిన కడుపులు సన్నగిలిన అవయవాలతో ఆహారం లేని పిల్లల ఆకారాలు నా కళ్లమీద పడినట్టున్నాయి.

## పాండుర వర్ణముగల గుర్రముపైనున్నవాడు

నాల్గవ రౌతును, అతని సహచరుని సంగతియు ఏమి? మరణము, మృతుల లోకము – "ఖడ్గమువలనను కరవువలనను మరణమువలనను భూమిలోనుండు క్రూర మృగముల వలనను" చంపుతునే ఉన్నాయా (6:8)?

ఖడ్గం ఎన్నడూ ఒరలో పెట్టబడినట్టు లేదు. గతము, ప్రస్తుతములోను ఉదాహరణలు ఎన్నో: అరవై లక్షల మంది యూదులు భయంకరంగా చంపబడ్డారు. పురుషులు, స్త్రీలు, బాలురు, బాలికలు హీరోషిమాలో అణుశక్తి గాలివలన లయపరచబడ్డారు; నేడు కూడ యుద్ధంవలన పాడైన పట్టణాల్లో సుడి తిరిగిపోయిన దేహాలు పడియున్నాయి.[13] ఇంటికి సమీపంలో, ప్రాణంకంటె అధికంగా ప్రేమించబడే ఒకరు పాతిపెట్టబడకయే ఉన్నారా?

కరువు మృతమైన తన కార్యాన్ని కొనసాగిస్తునే ఉంది. 1943లో, యుద్ధ ఫలితంగా చైనాలో యాభైలక్షల చావులు సంభవించాయి. 1970లో కాంబోడియాలో చెప్పనలవి కాని బాధలు కలిగాయి. వర్షము లేమివలన వచ్చే కరువు నేటికి చంపుతునే ఉంది.

మరణము యొక్క ఆయుధ శాలలో తెగులు ఎల్లప్పుడు పాడుచేసే ఆయుధంగానే ఉంది. (బుబోనిక్ తెగులు) నలుపు మరణం మిడిల్ ఈస్టులో, యూరోపు, ఆసియాలో ఆరవ, ఏడవ శతాబ్దాల్లో పది కోట్లమందిని చంపింది, మరియు పద్నాల్గవ శతాబ్దంలో

ఏడున్నర కోట్లమంది యూరప్‌లో మృత్యువాతపడ్డారు. 1918–19లో ఇన్‌ఫ్లూయంజా మా కుటుంబాన్ని బాధించింది; మా నాన్న యొక్క తల్లిదండ్రులు మృతిచెందిన రెండు కోట్ల మంది జనంలో ఉన్నారు (ఆ సమయానికి మా నాన్నగార్కి నాలుగు ఏండ్ల వయస్సు) AIDS అనే వ్యాధి నేడు బహు భయంకరమయ్యిందిగా రేగుతుంది.

"భూమిమీదనున్న క్రూర మృగాల సంగతి" ఏమిటి? ప్రపంచంలోని మా ప్రాంతంలో అడవి జంతువులన్నీ జంతు ప్రదర్శన శాలలో ఉంటాయి. మరణ వశంలో నేడు తక్కువ "క్రూర మృగాలే" ఉన్నాయా? లేక అడవి జంతువులకు మారుగా వేరే "క్రూర జంతువులు" – అంతకంటే ఎక్కువ మరణకరమైనవి – రోములోను, బ్యూరట్, బెల్‌ఫాస్ట్‌లోని భయంకరవాదులు; ఓక్లహోమాలోని ఓక్లహోమా సిటిలోని ఫెడరల్ భవనాన్ని కాల్చివేసిన మనుష్యుల్లా మార్పునొందారు; శ్వేత దేశమైన ఆర్కన్‌సాస్ యొక్క "బ్లూ లైట్ రేపిస్టులా"?[14]

నాల్గవ రౌతు స్వారి చేస్తునే ఉన్నాడని నేనంటే, ఎవరూ వాదించరని నేను నమ్ముతున్నా. ఎవరే వానిని తప్పించుకోలేరు. మొదటి ముగ్గురు రౌతుల మార్గంనుండి దూరంగా ఉన్నా, పాండుర వర్ణముగల గుర్రం మీద కూర్చున్నవానిని నీవు తప్పించుకోలేవు. అతని అపాయింట్‌మెంట్ బుక్కులో నీ పేరుంది (హెబ్రీయులకు 9:27).

నలుగురు రౌతులు యింకా స్వారి చేస్తున్నట్టు నిన్ను ఒప్పించానా? వారు "నిత్య దర్శనమిచ్చేవారని" అయితే జరిగే ఒక మార్పు వారు పనిచేసే తీరుకు సంబంధించిదేనని Earl Palmer అన్నాడు:

> తన వేటను మొదటి శతాబ్దంలో అంబులతో వెంటాడిన విలుకాడు ఈ శతాబ్దంలో అంతర్ ఖండపు బాలిష్టిక్ మిస్సైల్సును ఉపయోగిస్తాడు. యుద్ధ రథములతో మొదటి శతాబ్దపు బెదిరింపులు ఇరవైయవ శతాబ్దపు చివరి దినాల్లో ఎక్కువ వేగంతో కదిలే యుద్ధ టాంకులతోను, హెలీకాప్టర్స్, పట్టణపు వీధుల్లో తటాలున జరిగే దాడులతోను కూడి ఉన్నాయి. కరువు, మరణము అనేవి మాత్రమే అలాగే ఉండిపోయాయి. [వ్యవసాయ సంబంధమైన] మొదటి శతాబ్దపు బిడ్డ పస్తు పడియుండడం పరిశ్రమల ఇరవైయవ శతాబ్దంలో బిడ్డ పస్తు పడి ఉండడం ఒక్కటిగానే ఉంది.[15]

## ఆలాటివారిని దేవుడు ఎందుకు సవారి చేయనిస్తాడు?

నేడు ఆ నలుగురు రౌతులు సవారి చేస్తున్నట్టు మనం అంగీకరించినట్టయితే, – యోహాను దినాల్లో వేసిన ప్రశ్నయే: "ఎందుకు?" అనేది నేడును లేవనెత్తబడింది. ఉద్దేశింపకుండ దేవుడు ఏ కార్యాన్ని జరిగింపడు. ఈ నలుగురు రౌతుల సవారినుండి ప్రభువు ఏ సందేశాన్ని చెప్పదలచాడు? మొదటి శతాబ్దపు క్రైస్తవుల దృష్టిలో, మన గత పాఠంలో, ఈ ప్రశ్నతో మనం పెనుగులాడాం. మన దృష్టిలో యిప్పుడు దానితో పెనుగులాడదాం.[16]

### భవిష్యత్తు దుఃఖకరమైనవాటితో నింపబడుతుంది

మనం ఎరగాలని దేవుడు కోరుతున్న ఒక సత్యమేమంటే, లోకానికి సంబంధించినంత మట్టుకు, భవిష్యత్తు ఎల్లప్పుడు దుఃఖంతో నిండినదైయుంటుంది. టామీ సౌత్ యిలా

రాశాడు, "కొందరు ప్రజలు ఊహాజనికమైన 'భువన స్వర్గాన్ని,' శాంతి సమాధానాలతో కూడిన 'స్వర్ణ యుగంకొరకు' ఎల్లవేళలా ఎదురు చూస్తూ ఉంటారు. అది ఎన్నడూ సంభవించదని మొదటి నాల్గు ముద్రలు గట్టిగా నొక్కి ప్రకటిస్తున్నాయి. పరలోకం పరలోకంలోనే ఉంటుంది, దానికి ఒక నిమిషం కూడ ముందుగా ఉండదు."[17]

మన చుట్టునున్న బాధలే పాప లోకంలో మనం జీవిస్తున్నట్టు రుజువుగా ఉన్నాయి. మొదటి పాపము ముండ్ల తుప్పలు, గచ్చపొదలను, చెమటను, వేదనను తెచ్చింది (ఆదికాండం 3:16-19). వీడని పాపపు స్థితి భూమిని బాధింపసాగింది. Metzger యిలా రాశాడు:

> కరువుకు, మరణానికీ, నరకానికీ దేవుడు సముఖుడు కాడు, కాని దేవుని ఏలుబడిని జనులు ప్రతిఘటించినట్టయితే, అవి వారి వెంట వస్తాయి ... పర్వత శిఖరంనుండి కాలు వెలుపల పెట్టినట్టు, భౌతిక చట్టాన్ని అలక్ష్యం చేస్తే, విపత్తు వెంట వస్తుంది. నైతిక చట్టాన్ని నిర్లక్ష్యపెట్టితే, అంతే నిశ్చయంగా విపత్తు వస్తుంది. ... దేవుడు బాధలను సంకల్పించాడు, కాని మనం స్వేచ్ఛాచిత్తులమైయున్నంత కాలం ఆయన వాటిని అనుమతిస్తుంటాడు.[18]

## నమ్మకస్థులు కష్టాలను ఎదుర్కొంటారు

మనం నమ్మకస్థులమైనా, మనం కష్టాలను ఎదుర్కొంటామన్న సత్యాన్ని మనం గ్రహించాలని దేవుడు కోరుకుంటాడు. "ఆరోగ్యము-ధనము" అనేవాటిని నిర్బంధంగా చెప్పే నేటి ప్రవక్తలు – నిజంగా నమ్మకస్థులైనవారు ఈ జీవిత బాధలనుండి మినహాయించ బడతారని నొక్కి చెప్తుతారు. వారి శిష్యులు[19] పరిపూర్ణారోగ్యము, ఆర్థిక భద్రత వాగ్దానం చేయబడతారు. శ్రమలకు సంబంధించి, "శ్రమ లేదు" అని వారంటే ప్రభువు యొక్క సందేశం ఎదురు చూడని సంభవాలేమీలేవని అంటుంది. "అబద్ధ ప్రవక్తలు" లేచి "అనేకులను తప్పుదార్లు" పట్టిస్తారని ప్రభువు తెలిపారు (మత్తయి 24:11). "అనేకులైన అబద్ధ ప్రవక్తలు లోకములోనికి బయలు వెళ్లియున్నారు" అని యోహాను అన్నాడు (1 యోహాను 4:1బి). నమ్మకమైనవారికి సమస్యలుండవని[20] చెప్పేవారే ప్రభువైన యేసూ, యోహానులు పలికిన మాటలకు రుజువైయున్నారు.

> సత్యమేమంటే, నీటి సమాధియైన బాప్తిస్మమునుండి ఆత్మ సంబంధంగా బయటికి వచ్చినప్పుడు శాంతి ఐశ్వర్యాలతో కూడిన భౌతిక ప్రపంచంలోనికి క్రైస్తవుడు రాడు. భౌతికమైన జీవులుగా, అనుదిన కలవరాలను, భయానకమైన లోకపు సంభవాలు, వ్యాధులు మరణం అనే మిగిలిన మానవజాతి ఎదుర్కొనే వాటినన్నిటిని మనం కూడ ఎదుర్కోవాలి ... .[21]

గత పాఠంలో, "కలత, శ్రమలు, బాధలు మనుష్యులందరి భాగమైయుంటాయి, కాని క్రైస్తవులు రెండంతల భాగం పొందుతారు: యేసు శిష్యులు సాధారణ జీవిత మార్పులకు గురిచేయబడడం మాత్రమే గాక, వారు అపార్థం చేయబడి తమ విశ్వాసాన్ని బట్టి కూడ తరచుగా హింసింపబడతారని" నేను అన్నాను. ఈ సత్యాన్ని మనమింకను ఎరుగకుండినట్టయితే, మనం దాన్ని ఎరగాలి.

భయముతో పరుగిడు గుర్రాలు కలిగించే అధిక భయం లేక కలత అనే భావాన్ని తెలపడానికి నేను తంటాలు పడ్డాను. చిందరవందరగా కలతతో పరుగెత్తడాన్ని మనలో కొద్దిమంది చూచియుండవచ్చు, అలాటివాటిలో కొన్నింటిమీద స్వారి కూడ చేశాను. అయితే ఏదీ నన్ను భయపెట్టలేదు. (ఒకటి నన్ను క్రింద పడవేసినప్పుడు నా భావాలు దెబ్బతిన్నా.) ఈ ఉదాహరణ జ్ఞాపకం వచ్చింది: రైలుబండి సమీపించేటప్పుడు, రైలు పట్టాల మీద నిలబడడం అపాయమని మనలో ఎక్కువమందికి తెలియును. రైలు పట్టాల మీదనే ఉండడానికి తీర్మానించుకున్నట్టు ఊహించు, ఏమైనాసరే. పెద్ద రైలుబండి మనమీదికి దూసుకొని వస్తున్నట్టు, చక్రాలు గిరులు కొట్టుతున్నాయి, కూత ఘీంకారం చేస్తుంది అని ఊహించి యిప్పుడు నీవు ఎలా ఫీలౌతావో. ప్రాచీన లోకంలో గుర్రాలు తమమీదికి దూసుకొని వస్తూ, దాగుచోటు లేకుంటే దాదాపుగా ఆలాటి ఉద్వేగమే కలిగియుండేది.

యేసు యొక్క శిష్యులకు అది అంత సులభమైన పని కాదు అని రుజువు చేయడానికి నలుగురు రౌతుల దర్శనం చేర్చబడింది.

**కలత చెందినవారిని తండ్రి ఆదరిస్తాడు**

బాధింపబడిన తన పిల్లలను ఆయన ఎల్లవేళల ఆదరిస్తాడని మొదటి నాలుగు ముద్రలనుండి దేవుడు మనలను నేర్చుకో కోరతాడనేది ప్రధాన సత్యమని నేను తలంచుతాను. లోకము సమస్యలతో నిండియున్నదనియు, ఆ సమస్యలలో కొన్ని మన చుట్టు ఉండి మనమీద చింది పడతాయనియు మనలో ఎక్కువ మందికి ముందుగనే తెలుసు. మనకు జ్ఞాపకం చేయవలసిందేమంటే – సమస్యలు వచ్చినప్పుడు దేవుడు మనలను విడిచిపెట్టడు – అనేది.

ఆ నలుగురు రౌతులను ఆయన సవారి చేయనివ్వడానికి ఒక హేతువు – దేవుని కొరకైన మన అవసరతను మన మనస్సుల్లో నాటించడానికి – ఆయనవైపు తిరిగేలా చేయడానికి. ఈ నలుగురు రౌతులను అపవాది వ్యతిరేకమైన హేతువుకొరకు వినియోగించుకుంటాడు: దేవుని యొద్దనుండి జనులను మళ్లించడానికి. అపవాది విజయానికి ఉదాహరణ దేవుడు లేడని "రుజువు చేసే" జనమెరిగిన వాదంలో కన్పిస్తుంది: "దేవుడున్నట్టయితే," "లోకంలో యింత బాధలు ఎందుకు కలగాలి?" అని తప్పుడు వివేకం అడుగుతుంది.[22]

సామాన్య మూకకు సంబంధించినంతమట్టుకు, ఆ రౌతులను అపవాది కుయుక్తి విధానంలో ఉపయోగించుకుంటాడు: భూ గ్రహము యొక్క సమస్యల మీద జనుల దృష్టిని మళ్ళేలా ఆ రౌతులు కలుగజేసిన నాశనాన్ని వాడు ఉపయోగించుకుంటాడు. ఈ తంత్రాన్ని గూర్చి Eldred Echols యిలా రాశాడు,

> మనం భౌతికమైన జీవులమని ఎరిగి, ఆత్మ సంబంధమైన భద్రతనుండి మనలను లాగివేయడానికి సాతాను ప్రతివిధమైన భౌతిక సాధనాన్ని వినియోగించుకుంటాడు. భౌతికంగా వాడు మనమీద దాడిచేసి, మన దృష్టి ఆకలిమంట, రోగము, కరువు, వాతావరణం వగైరాల మీద నిలిపేలా వాడు చేస్తాడు. అతి ప్రాముఖ్యమైన ఆత్మ

సంబంధమైన యుద్ధంనుండి మన దృష్టిని వాడు మరల్చుతాడు [అంటే, వానితో మనం చేసే యుద్ధంనుండి].[23]

విశ్వాసులకు విరోధంగా చేసే యుద్ధంలో, సాతాను ఈ తంత్రాన్ని మరో అడుగు ముందుకు తీసికొనిపోతాడు. మన సొంత జీవితాలను ఢీకొనేలా ఈ రౌతులను మనం కనుగొన్నప్పుడు, "క్రూరమైన ఆ జంతువుల మీదను, జాలిలేని వాటి రౌతులమీదను నీ దృష్టిని కేంద్రీకరించు. అణచివేసే వాటి చర్యలతో నీ మనస్సును, హృదయాన్ని ప్రవహింపజేయనియ్యి. నిరాశలోనికిని, నిస్పృహలోనికిని అవి నిన్ను త్రొక్కనిమ్మని అపవాది గుసగుసలాడతాడు!" పీటర్ సన్ యిలా రాశాడు,

> ఏ రూపంలోనైనా మనం చెడుగును అనుభవించినప్పుడు అది మొత్తమైనట్టుగా భావింపబడుతుంది. తక్కిన ప్రతిదానిని అది వెలుపట ఉంచి మూసేస్తుంది. ఒక పంటి నొప్పి శరీరంలోని ప్రతి భాగంలో ఉన్న ఆరోగ్యపు గ్రహింపును లేకుండ చేస్తుంది. ప్రయాస లేకుండ నా మోచేయి వంగుతుందనే అద్భుతమైన వాస్తవాన్ని అభినందించకుండ ఒక బొటన వ్రేలి నొప్పి చేస్తుంది.[24]

పీటర్ సన్ చెప్పిన ఈ మాటలను నేను చదివినప్పుడు, భయంకరమైన నా పంటి నొప్పి నిద్రలేని రాత్రిలో లోకమంతా అదృశ్యమై నా దవడలోని భయంకరమైన బాధయే మిగిలిపోయింది. మనం జాగరూకులం కాకుండినట్టయితే, తీవ్రమైన కలతను మనం ఎదుర్కొన్నప్పుడు, దానిలో మనం ఎంతగా మునిగిపోతామంటే, ప్రతి దానిమీద మన దృష్టి కోల్పోయేవరకు అది జరుగుతుంది. జీవితంలోని మంచిని మనం చూడలేకపోవచ్చు, అవసరతలో ఉన్న యితర మనుష్యులు మనకు కన్పించకపోవచ్చు, మనలను ప్రేమించే మన దేవుని సహా మనం గుర్తించలేకపోవచ్చు.

అక్టోబరు 1993 లైఫ్ వార పత్రికలో జెన్సన్ అనే బాలుడు పిల్లనగ్రోవి ఊదుతున్న ఆకర్షణీయమైన ఫోటో ఉంది. పొడవైన నల్లటి దెబ్బల క్రింద అతని కండ్లు ఉండవలసిన చోట ఖాళీ లొట్టలు మాత్రమే మిగిలిపోయాయి. కారణం ఏమైయున్నా, అంధత్వం గూర్చి దుఃఖించాలిసిందే, కాని కొలంబియాలోని బొగొటాలోని జెన్సన్ అంతకంటె దుఃఖకరమైన అనుభవం కలిగియున్నాడు. అతడు పది నెలల శిశువైయుండగా, తీవ్రమైన విరోచనాల నిమిత్తం అతని తల్లి హాస్పిటల్‌కు తీసికొని వెళ్లింది. మరు దినం ఆమె తిరిగి వచ్చేసరికి, ఆ బాలుని కండ్లు కట్లచే మూయబడ్డాయి. అతని దేహం ఎండిన రక్తంతో విస్తరించియుంది. అతనినామె మరొక హాస్పిటల్‌కు తీసికొనిపోయింది. ఎవరో అతని కండ్లు దొంగిలించారని చెప్పారు. ఎంత విషాదకరం! కొలంబియాలోని అవయవాల దొంగలకంటె మరి ఎక్కువ విషాదకరమైన సంగతిని చెప్పనియ్యి: ఆత్మ సంబంధమైన దృష్టిని దొంగిలించేవాడొకడు ఉన్నాడు, నిజంగా ఏది ప్రాముఖ్యమయ్యిందో దాన్ని చూచి వివేచించే సామర్థ్యాన్ని, మన జీవితాల మీద దాడిచేసే బాధలలో దేవుడు చేసింది చూచే సామర్థ్యమును వాడు దొంగిలించుతాడు. ఆ పని చేసేవాడు సాతాను![25] "సాతాను తంత్రములను మనము ఎరుగనివారము కాము." అందుకు దేవునికి స్తోత్రం (2 కొరింథీయులకు 2:11బి). "యీ జీవన సంబంధమైన విచారములను" అపవాది

మనమీద ప్రయోగించి ఆత్మ సంబంధమైన వివేచనను దొంగిలించకుండ జాగ్రత్తగా ఉందము (లూకా 8:14).

6:1–8లో ఉపయోగింపబడిన మాటలు సమస్తము దేవుని అదుపులో ఉన్నదని నొక్కి పలికి, ఆయన ఏర్పాట్లను, ఆయన ఉద్దేశాలను జరిగించుకొనడానికి సాధనములుగా ఉన్నాయని గత పాఠంలో సూచించాను. మన పఠనం కొనసాగే కొలది, ఆయన ఏర్పాట్లు ఉద్దేశాలలోని ప్రధానాంశం తన ప్రజలను దీవించడమే అయ్యుంటుందని చూస్తాం. దేవుడు మనలను ప్రేమిస్తున్నాడు. ఆయన మన పక్షంగా ఉన్నాడు. చాల కాలం క్రిందట ఆయన మోషేతో యిలా అన్నాడు: "… నా ప్రజల దురావస్థను నేను నిదానించి చూచితిని, వారి మూలుగు వింటిని, వారిని విడిపించుటకు దిగి వచ్చియున్నాను …" (అపొస్తలుల కార్యములు 7:34ఎ). అదే భావన దేవునికి మొదటి శతాబ్దంలో ఉంది, అది నేటికీ ఆయనకు అలాగే ఉంది!

## ముగింపు

సమస్యలకు సంబంధించి, ప్రకటన గ్రంథం చదివే క్రైస్తవులకు "సర్‌ప్రైజ్‌లు" ఏవీ లేవు. బాధలు తప్పనిసరియని నాలుగు ముద్రలు గుర్తు చేస్తున్నాయి. అత్యాశ, యుద్ధం, ఆర్థికమైన బాధలు, మరణము అనేవి జీవితం యొక్క సంపూర్ణ దృశ్యంలో భాగమైయుంది. లోకము యొక్క అంధకారమైన భాగం పాపముచేత కళంకం చేయబడింది. క్రైస్తవుడు నిరాశపడాలని దాని అర్థం కాదు. "దేవుడు మన పక్షముగా నుండగా … మనం ఎలా ఓడిపోతాం?" (రోమా 8:31).[26]

రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో, హారో స్కూలులో కృతార్థులకు[27] విన్‌స్టన్ చర్చిల్ ఉపన్యసించాడు. ఆ ఉపన్యాసంలోని అతని మాటలు నిలిచిపోతాయి: "ఎన్నడు నిరాశచెందకు, ఎన్నడు నిరాశచెందకు, ఎన్నడు, ఎన్నడు, ఎన్నడు – ఏ విషయంలోను, గొప్పగాని చిన్నగాని, పెద్దదేగాని, అందమైనదేగాని, దేనికి లోబడకు …"[28] అపవాదితో మనం చేసే పోరాటంలో, "ఎన్నడూ లోబడకు" అని బైబిలు అంటుంది. "నిబ్బరముగలిగి ధైర్యముగా నుండుము, దిగులుపడకుము జడియకుము. నీవు నడుచు మార్గమంతటిలో నీ దేవుడైన యెహోవా నీకు తోడైయుండును" (యెహోషువ 1:9). ఈ లేఖన భాగంలోని సత్యమే రాబోయే పాఠాలలో మళ్లీ మళ్లీ ప్రతిధ్వనిస్తుంటుంది.

## ఉపాధ్యాయులకు, సువార్తికులకు నోట్సు

నీవు కావాలనుకుంటే, దీన్ని గత పాఠాన్ని కలుపు: (1) యోహాను కాలంలోని నలుగురు రౌతులు, (2) నేటి నలుగురు రౌతులు.

## సూచనలు

[1]నీవు నివసించే చోట ఇంపైన, యింపుకాని ఆకస్మిక సంభవాల ఉదాహరణలు సరిపోనివైయున్నట్టయితే, నీ సొంత ఉదాహరణలను వాడు. [2]హింసను గూర్చి క్రీస్తు ప్రభువు బోధలోని యితర ఉదాహరణలకు, మత్తయి 5:10–12, 44; 10:23; 13:21; 23:34; లూకా 11:49; 21:12; యోహాను 15:20 చూడు. [3]John Wick Bowman, *The First Christian Drama: The Book of Revelation* (Philadelphia: Westminster Press, 1955), 49. [4]Eugene H. Peterson, *Reversed Thunder* (San Francisco: HarperCollins Publishers, 1988), 76. [5]Bruce M. Metzger, *Breaking the Code: Understanding the Book of Revelation* (Nashville: Abingdon Press, 1993), 59. [6]Burton Coffman, *Commentary on Revelation* (Austin, Tex.: Firm Foundation Publishing House, 1979), 142. [7]తెల్ల గుర్రం మీద ఆసీనుడగువాడు యేసు అని నీవు తీర్మానించుకొన్నట్టయితే, నీవు ఈ సబ్‌పాయింట్‌ను తీసికోవాలి: సువార్త ముందుకు సాగుతున్నందుకు దేవునికి స్తోత్రము. [8]ఆ నాలుగు గుర్రపు రౌతులను నేడు నీవు వర్ణించుటలో, నాకును, నా మాట వినేవారికిని నా ప్రయోగాలు, ఉదాహరణలు అర్థ సహితంగా ఉంటాయి. నీకును నీ శ్రోతలకును అవసరమైన రీతిలో విషయాలను సర్దుకో (ప్రక్షిప్తం చేయి). [9]Calvin Miller, *A Requiem for Love,* quoted in Craig Brian Larson, ed., *Illustrations for Preaching and Teaching From* Leadership Journal (Grand Rapids, Mich.: Baker Books, 1993), 93. [10]Quoted in John Bartlett, *Bartlett's Familiar Quotations,* 16th ed., gen. ed. Justin Kaplan (Boston: Little, Brown, and Co., 1992), 636.

[11]Quoted in Leonard Louis Levinson, *Webster's Unafraid Dictionary* (New York: Collier Books, 1967), 254. Sherman was a Union general in the U.S. Civil War. [12]Joel Davis అనే నా స్నేహితుడు – సమస్య పండించేది కాదు పంపిణీ చేసేదియని అన్నాడు. అతడు రైతు. ఎక్కువగా అవసరమైన దేశాల్లోనికి సాంకేతిక పరిజ్ఞానము తీసికొని వెళ్లే సంబంధిత సమస్య ఉంది. [13]ఈ పాఠంలో ఉన్న లెక్కలకు సంబంధించిన సమాచారం పలు రకాలైన encyclopediaల నుండి యింకా యితర మూలలలోనిది. [14]పోలిసువారి కారుగా ఉండడానికి అతని కారు బ్లూ లైటును మీది పెట్టుకొనేదిగా ఉంటుంది. అతడు స్త్రీ డ్రైవరులను ఆపి మానభంగం చేస్తుంటాడు. [15]Earl F. Palmer, *1, 2, 3 John & Revelation,* The Communicator's Commentary Series, vol. 12 (Dallas: Word Publishing, 1982), 177. [16]అవసరతను బట్టి, ముందు పాఠంలోని జవాబులు ఈ పాఠంలోని జవాబుల మీద పడుతుంటాయి. [17]Tommy South, "The Four Messages of the Seven Seals," *Truth for Today* (November 1988): 9. [18]Metzger, 58. [19]సాధారణంగా, వారి శిష్యులుగా ఉండాలంటే ఆరోగ్యమైన డొనేషన్లు ఈ ఉపాధ్యాయులకు చెల్లించాలి. [20]వారు బైబిలు చదువలేదా? యోబు కథను వారు చదువలేదా లేక రొట్టెముక్కల కొరకు నమ్మకమైన లాజరు తంటాలు పడలేదా లేక నమ్మకమైనవారు శ్రమ అనుభవించిన యితర వంద ఉదాహరణలు లేవా?

[21]Eldred Echols, *Haven't You Heard? There's a WAR Going On!: UnLocking the Code to Revelation* (Fort Worth, Tex.: Sweet Publishing, 1995), 82. [22]ఈ వాదన ఎంత ప్రజాభిమానాన్ని చూరగొన్నా, ఇది వాదనకు బదులివ్వడం నా ఉద్దేశం కాదు. ఈ నలుగురు రౌతులను అపవాది తన ఉద్దేశాలకొరకు ఎలా ఉపయోగించు కుంటాడో నేను కేవలం ఉదహరించగోరుతున్నా. [23]Echols, 72. [24]Peterson, 73. [25]Craig Brian Larson, ed., *Contemporary Illustrations for Preachers, Teachers, and Writers* (Grand Rapids, Mich.: Baker Books, 1996), 240. [26]Eugene H. Peterson, *The Message: New Testament With Psalms and Proverbs* (Colorado Springs, Colo.: NavPress Publishing Group, 1995), 379. [27]Harrow House is a private boys' school in Harrow, Middlesex, England. [28]Quoted in John Bartlett, *Bartlett's Familiar Quotations,* 16th ed., gen. ed. Justin Kaplan (Boston: Little, Brown, and Co., 1992), 621.

## రివ్యూ మరియు చర్చకొరకైన ప్రశ్నలు

1. ఇంపైన, యింపుకాని ఆకస్మిక సంభవాలకు యితర ఉదాహరణలివ్వగలవా? ఇంపుకాని ఆకస్మిక సంభవాలను గూర్చి నీవు యిష్టపడతావా?
2. ఆ నలుగురు రౌతులు నేడును సవ్వారీ చేస్తున్నారంటే నీవు అంగీకరిస్తావా?
3. తెల్ల గుర్రం మీద కూర్చుండినవాడు చేసినవాటికి యితర ఉదాహరణ లివ్వగలవా? తాను ఎన్నడూ నీ జీవితం, నీ కుటుంబం, నీ స్నేహితుల జీవితాల్లోనికి సవ్వారీ చేయలేదా? ఎర్ర, నల్ల, పాండుర వర్ణము గల గుర్రాల సంగతి ఏమిటి?
4. దేవుడు శ్రమలు *కలిగించడానికిని*, వాటిని *అనుమతించడానికిని* మధ్యగల వ్యత్యాసమేమి?
5. "ఈ లోకానికి సంబంధించినంత మట్టుకు, భవిష్యత్తు ఎల్లప్పుడు ఆపదలతో కూడినదైయున్నదనే దానితో" నీవు ఏకీభవిస్తావా?
6. "నమ్మకస్థులమైయుండినను, మనము శ్రమలు ఎదుర్కోవలసి వస్తుందనేదానితో" నీవు ఏకీభవిస్తావా?
7. "బాధల్లో క్రైస్తవులు రెండంతలు పొందుతారు" అని రచయిత అనడంలో గల ఉద్దేశమేమి? నీవు ఏకీభవిస్తావా?
8. దొమ్మిగా వచ్చి త్రోసికొనుటకు రచయిత రైలుబండి కలిగించే భయాన్ని ఉదాహరణగా ఉపయోగించాడు నీవైతే ఏ ఉదాహరణను ఉపయోగిస్తావు?
9. "బాధల్లో ఉన్న తన పిల్లలను దేవుడు ఎల్లప్పుడు ఆదరిస్తాడు" అనేదానితో నీవు ఏకీభవిస్తావా?
10. మన విశ్వాసాన్ని పాడు చేయడానికి సాతాను భౌతిక సమస్యను ఎలా ఉపయోగించుకుంటాడు? ఈ లోకంపై, సాధారణంగా అతడు ఎక్కువ ప్రభావాన్ని చూపుతాడని నీవు తలంచుతావా? నీ ఆలోచనలపై వాడు ఎలాంటి ప్రభావాన్నైనా చూపాడా అనేది అతి ముఖ్యం.
11. దేవుడు మన పక్షంగా ఉన్నాడని నిజంగా నీవు నమ్ముతావా? మనం దాన్ని నిజంగా నమ్మితే, అది మన జీవితాల మీద ఎట్టి ప్రభావాన్ని కనుపరచుతుంది?



నలుగురు గుర్రపు రౌతులు (6:1–8)